


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్

సంగారెడ్డి

సిద్దిపేట

శుక్రవారం 18 అక్టోబర్ 2024


## జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో

# విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం

- జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం.
- యువత రాజకీయాల్లోకి రావాలి.
- గీతం ఛేంజ్-మేకర్స్-లో పిలుపునిచ్చిన కొల్లం ఎంపీ.
- తన స్వీయ అనుభవాన్ని పంచుకున్న ఎన్.కె.ప్రేమచంద్రన్ .
- పార్టీ బలంతో సంబంధం లేకుండా ప్రభావవంతమైన మార్పును సాధించవచ్చు.






- ఓటు బ్యాంకు రాజకీయాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం.
- వార్డు సభ్యుని స్థాయి నుంచి, ఎమ్మెల్యే, మంత్రిగా, ఐదుసార్లు ఎంపీగా తన మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితం.
- సుస్థిరతకు ప్రాధాన్యత ఇవ్వాలని భవిష్యత్తు తరాలకు పిలుపు
- మనదేశ చరిత్రలో క్విట్ ఇండియా ఉద్యమం కీలక ఘటం.

*: సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి, ఎన్.కె. ప్రేమచంద్రన్*

మిగతా 5లో

## అర్హులైన ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదుచేసుకోవాలి

- జిల్లాలో తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు కేంద్రాల ఏర్పాటు.
- డిగ్రీ-2021 నవంబర్ లోపు పూర్తి చేసిన వారు అర్హులు.
- ఓటర్ నమోదు తేదీలు2024 సెప్టెంబర్ 30 నుండి ,నవంబర్ 06 తేదీ వరకు.



మిగతా 5లో

### ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98245 మంది

# రైతుల ఖాతాలో జమ

- దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి.
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు రుణమాఫీ పై జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష.
- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి.
- ధాన్యం కొనుగోలు, రవాణా, దిగుమతి లో సమస్యల తలెత్తకుండా చర్యలు చేపట్టాలి.
- కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద అవసరం అయిన హమాలీలను ఏర్పాటు చేయాలి.
- కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పలిన్ లు అందుబాటులో ఉంచాలి.
- రైతు రుణమాఫీ వేగవంతంగా అమలు చేయాలి.

మిగతా 8లో

# తూప్రాన్ తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా

## ప్రముఖ దినపత్రిక విలేఖరిని తొలగించాలంటూ ఆందోళన



తూప్రాన్ మేజర్ న్యూస్. : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రావెళ్ళి గ్రామానికి చెందిన మన్నె ఇందిరమ్మ కుటుంబ సభ్యులు సర్వే నంబరు 288 లోని కబ్జా కాస్తులో ఉన్న తమ భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడాలని కోరుతూ బుధవారం తూప్రాన్ లోని మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద బైటాయించి పురుగుమందు డబ్బాతో ఈనాడు దినపత్రిక విలేఖరిని తొలగించాలంటూ నినాదాలు చేశారు. రావెల్లి గ్రామానికి చెందిన మన్నె ఇందిరమ్మ తమ వారసులు కలిసి పూర్వ కాలం నుండి కబ్జా కాస్తులో ఉండి పొలం దున్నుతూ జీవిస్తున్నారు. తమ తాతల తండ్రుల సమాధులు కలిగి ఉన్న భూమిలోకి మంగలి ముణెమ్మ తరపున అక్రమంగా వచ్చి భూమి తమదేనంటూ దౌర్జన్యం చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారి పేరిట రికార్డుల్లో మార్పు కోసం ప్రయత్నిస్తున్నారని దీనికి ఒక ప్రముఖ దినపత్రిక విలేఖరి భయ భ్రాంతులకు గురి చేస్తూ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ భూమిపై పెట్టుకున్న ఫౌతి దరఖాస్తులను తిరస్కరించాలని వారు డిమాండ్ చేస్తూ మండల తహసీల్దార్ విజయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి కు వినతి పత్రం కూడా అందజేశారు. కలెక్టర్ ను కలిసి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు ఇవ్వనున్నామని తెలిపారు.

# దళారులకు విక్రయించి మోసపోవద్దు



అల్లాదుర్గం, మేజర్ న్యూస్ : రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని తహశీల్దారు మల్లయ్య, ఇన్చార్జి ఎంపిడిఓ శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ కి కనీస మద్దతు ధర 2320, సాధారణ రకానికి 2300 చెల్లిస్తుంది అన్నారు. కావునా రైతులందరూ కోనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, ఏపిఎం నాగరాజు, సీసీలు బేతయ్య, ఆబెద్, ఆపరేటర్ చంద్ర శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, మాజీ ఎంపీటీసి గొండ లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు టి సాయిలు, రఘురాం రెడ్డి, పి వెంకటేష్, వి దుర్గేష్, శ్రీనివాస్, షరీఫ్, రైతులు పాల్గొన్నారు.

# కర్ణాటక ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు సన్మానం బస్సులు అతివేకంగా నడపకూడదని వినతి

రాయికోడ్, జహిరాబాద్, సూర్య మేజర్ న్యూస్ కర్ణాటక రాష్ట్రం నుండి ప్రతిరోజు మన తెలంగాణ రాష్ట్రం లోకి జహీరాబాద్, నుండి హైదరాబాద్ తదితర పట్టణాలకు కర్ణాటక రాష్ట్ర నుంచి వందలాది బస్సులు వస్తూ పోతూ ఉంటాయి. ఈ తరుణంలో డ్రైవర్లు జాగ్రత్త వల్లనో లేదా ఆ బస్సులకు వేగ పరిమితి లేనందు వలన డ్రైవర్లు త్వరగా తమ గమ్యాలకు చేరుకోవాలని వాహనాలను అతివేగంగా నడిపిస్తూ అనేకమైన రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు ఈ ప్రమాదాల వల్ల మన రాష్ట్ర ప్రజలు ఎందరో ప్రాణాలు కోల్పోవడం జరిగింది మరికొందరు వికాలాంగులుగా మారిపోతున్నారు. గత కొన్ని రోజులుగా తరచూ కర్ణాటక బస్సు డ్రైవర్లు రోడ్డు ప్రమాదాలు చేస్తూ ఎందరో ప్రాణాలు గాలిలో కలుపుతున్నారు గత కొన్ని రోజుల క్రితం గణేష్ పూర్ గ్రామస్తులు ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి కర్ణాటక బస్సు ఢీకొనగా అక్కడికక్కడే ప్రాణాలు వదలడం జరిగింది, అదేవిధంగా దిడిగి కొత్తూరు గ్రామానికి చెందిన ఒక కుటుంబం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా కర్ణాటక బస్సు ఢీకొట్టడంతో వారు మరణపు అంచునకు వెళ్లి అనేక గాయాలపాలై కొన్ని రోజులు ఆస్పత్రిలో చికిత్స చేసుకొని ఇటీవలే కోలు కోవడం జరిగింది, అదేవిధంగా జహీరాబాద్ పట్టణం క్రిస్టియన్ కాలనీ అల్లిపూర్ వాస్తవ్యురాలైన పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సువర్ణ దేవిడ్ మరియు బాబు అనే ఇంకొక వ్యక్తి ద్విచక్ర వాహనంపై ప్రార్థన నిమిత్తం చర్చికి వెళుతున్న క్రమంలో అల్లిపూర్ దర్గా సమీపంలో జాతీయ రహదారిపై కర్ణాటక బస్సు బలంగా ఢీకొట్టడంతో ఆవిడ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ సంఘటనలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని నాల్కల్



మండల గంగ్వార్ చౌరస్తా వద్ద గంగ్వార్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, యువకులు కలిసి అటువైపుగా వెళ్తున్న కర్ణాటక బస్సులను ఆపి వారి చేతికి గులాబీ పువ్వులు ఇచ్చి శాలువాతో సన్మానం చేసి బస్సులు నడుపుతున్నప్పుడు జాగ్రత్తగా నడపాలని మీ అజాగ్రత్త వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు కావున వాహనాన్ని జాగ్రత్తగా నెమ్మదిగా నడపాలని, మీ ఇంటి వద్ద కూడా మీ వారు మీ కొరకై వేచి ఉంటారు కావున సురక్షితమైన డ్రైవింగ్ చేస్తూ ప్రజలకు తమ తమ గమ్యాలకు చేర్చాలని మర్యాదపూర్వకంగా, ప్రేమతో సన్మానం చేసి డ్రైవర్లకు కండక్టర్లకు కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో హద్నూర్ సిఐ హనుమంతు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గణేష్ పూర్ నాయకులు మల్లప్ప, పోతుల వినోద్ కుమార్, బలరాం రెడ్డి, రంజిత్, న్యమతబాద్ రాజు, భీమప్ప, గ్రామ కార్యదర్శి వివేక్ గౌడ్, ఆటో డ్రైవర్లు, గ్రామస్తులు, యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



రాయికోడ్ సూర్య మేజర్ న్యూస్ మండలంలోని మహ్మద్ పూర్, రాయికోడ్, పింపడ్ పల్లి, ఇటికెపల్లి, కుశ్నూర్, గ్రామాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహర్షి శ్రీవాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజాకార్యక్రమాలు నిర్వహించి,పలు గ్రామాల్లో అన్నదానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆ మహానియుడి సేవలను స్మరించుకున్నారు అని కొనియాడారు ఈయొక్క కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారుద

# విజ్ఞాంతోనే మూఢనమ్మకాల నిర్మూలన

**- మంత్రాలు, మూఢనమ్మకాలను నమ్మొద్దు.**

**- సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,**

రామాయంపేట మేజర్ న్యూస్: చేతబడి బాణమతి మంత్రాలు మూఢనమ్మకమని, విజ్ఞానంతోనే మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రామాయంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఎస్సై బాలరాజు అధ్యక్షతన మానవ విలువలు కాపాడుదాం– మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్, ఎస్సై బాలరాజు హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను వదిలిపెట్టి, శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని అన్నారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం



చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు, భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు ప్రదర్శించి, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హిమజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ ప్రత్యూష, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాహసిల్దార్ సురేష్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్యాద పురుషోత్తముడు శ్రీరామచంద్రుడి చరిత్రను తన రామాయణం ద్వారా సకల మానవాళికి అందించిన మహనీయులు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోఆర్ ఐ గంగాధర్ గౌడ్,రమేష్,ప్రశాంత్, రాజలింగం, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శం

## ● వారి ఆశయాల సాధన దిశగా కృషి చెయ్యాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వాల్మీకి జయంతి, కొమరం భీం వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన కలెక్టర్ గురువారం నాడు సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతి చిత్రపటాలకు



పూలమాలలు వేసి కలెక్టర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాల్మీకి జయంతిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని.. దాని ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారని. మానవీయ విలువలను



ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన జ్ఞాన ఘని.. మహర్షి వాల్మీకిలి కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణమని..అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామన్నారు. అనంతరం కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వర్ధంతి వేడుకలలో నిర్వహించారు. ఆదివాసి ఆత్మగౌరవానికి ప్రతీక కొమరం భీమ్ అని జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు.తమ భూమిలో తమదే అధికారం అని (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, గిరిజన సంక్షేమ అధికారి, సంబంధిత నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ నియోజకవర్గంలో ఎంత చదువుతే అంత పెద్ద కళాశాలలు తెస్తా

**- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపనలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**

**- త్వరలో 169 కోట్లతో రైతుల కోసం సింగూర్ కెనాల్ కాలువ సీసీ పనులు శంకుస్థాపన**

పుల్కల్ మేజర్ న్యూస్: ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పుల్కల్ పరిధిలోని బస్వాపూర్ శివారులో 150 కోట్లతో ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన చేశారు అంతకుముందు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తున్న మంత్రి కి పుల్కల్ మండల అధ్యక్షుడు దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల శంకుస్థాపన అనంతరం కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పదవిలో ఉన్నప్పుడు మంజూరైన పనులు తప్ప గత పది సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని తాను ఉన్నప్పుడు జేఎన్టీయూ కళాశాల, 33 కెవి సబ్ స్టేషన్, ప్రతి మండలానికి మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, మార్కెట్ యార్డులు ,సింగూర్ బ్రిడ్జ్ ,ఎన్నో పెద్ద పెద్ద పనులు తన నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని అవి ముందు తరాల పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తీసుకొచ్చాను అని ఆయన గుర్తు



చేశారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అయిన తర్వాత 30 పడకల ఆసుపత్రి వట్టిపల్లి 150 పడకల ఆసుపత్రి జోగిపేట్ ప్రతి మండలానికి సబ్ సెంటర్లు



ఇవ్వడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు తన నియోజకవర్గం లో నిరక్షరాసులు ఉండొద్దని అందరూ చదువుకున్న వారై ఉండాలని ఎంతో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత పదవులు తెచ్చుకోవాలని నియోజకవర్గ ప్రజలు వారి పిల్లలకు ఉన్నత చదువులకు దోహదపడాలని ఆయన ప్రజలకు తెలియజేశారు త్వరలో సింగూర్ టూరిజం ఏర్పాటు చేసి పుల్కల్ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఆర్ అండ్ బి ఈఈ రాంబాబు, డి ఈ రవీందర్, ఆర్డీఓ పాండు, తాసిల్దార్ కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, లక్ష్మారెడ్డి, అంజయ్య, గోవర్ధన్, బోయిని శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దుర్గయ్య, సి డి ఆర్ యువసేన అధ్యక్షుడు విక్రమ్, వెంకటేష్, మేదరి పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ లు, మన్నె విట్టల్, సింగూర్ శ్రీనివాస్, పోచారం వెంకటరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ఆత్మూరి రవీందర్, బోయిని దామోదర్, ఫక్రుద్దీన్, యాదయ్య, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సహకరించండి

## బిహెచ్ఎల్ ఉన్నతాధికారులను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం మేజర్ న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల విషయంలో సంపూర్ణ సహకారం అందించాలని బిహెచ్ఇఎల్ పరిశ్రమ ఉన్నతాధికారులను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం బిహెచ్ఎల్ పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారంలో బిహెచ్ఇఎల్ ఎస్టేట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఈడి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా..

మున్సిపల్ పరిధిలోని ఎం ఐ జి 2 పరిధిలో అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణ పనులకు, ఎం ఐ జి 2 ముఖ ద్వారం నుండి అన్నమయ్య కాలనీ మీదుగా బి మ్యక్ వరకు గల రహదారిని మూసివేశారని వెంటనే ప్రారంభించాలని, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు అనుమతించాలని కోరారు. ఎస్టేట్ అధికారుల అభ్యంతరాల మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు.. అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన బెల్ ఈడి.. త్వరలోనే సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు మల్లేపల్లి సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య బాధిత ప్రజలకు అండగా ఉంటాం

## ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామస్తులతోపాటు జిఎంఆర్ కాలనీ లో నివసించే మహిళలు, పురుషులకు కంటి శస్త్ర చికిత్స కోసం ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ప్రత్యేక చొరవతో బస్సు ఏర్పాటు చేసి ఆర్వీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. కాలుష్యమయంగా మారిన కాజిపల్లి ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు ఆర్ కె ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ఫౌండేషన్ తరపున గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా కార్పొరేట్ వైద్య సేవలను అందించి కాలుష్య బాధిత గ్రామాల ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని దండే రమాకాంత్ స్పష్టం చేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక, మేజర్ న్యూస్ : దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేటలో దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్ తండ్రి కర్ణంపల్లి పర్శ గౌడ్ ఇటీవలే గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం రోజున పరామర్శించి ఓదార్చుతూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతిని కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

## - పిసిసి సభ్యులు మున్నూరు కిషన్



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ అన్నారు. గురువారం రేగోడు లోని బ్రహ్మంగారి మఠం ఆవరణలో ఐకెపి ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పిసిసి సభ్యులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్2320, సాధారణ రకం2300 అని పిసిసి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో సీత రావమ్మ ,మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, నాయకులు మల్లేశం (ఎల్ఐసి), శ్రీధర్ గుప్తా, ఫాజిల్, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్య అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపనలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**- రూ. 169 కోట్లు సింగూర్ కెనాల్ కాలువ త్వరలో సీసీ పనులకు శంకుస్థాపన**

పుల్కల్ మేజర్ న్యూస్: ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పుల్కల్ పరిధిలోని బస్వాపూర్ శివారులో 125 కోట్లతో ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన చేశారు. అంతకుముందు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వస్తున్న మంత్రి కి పుల్కల్ మండల అధ్యక్షుడు దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల శంకుస్థాపన అనంతరం కార్యక్రమంలో మంత్రి



దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పదవిలో ఉన్నప్పుడు మంజూరైన పనులు తప్ప గత పది సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని తాను ఉన్నప్పుడు జేఎన్టీయూ కళాశాల, 33 కెవి సబ్ స్టేషన్, ప్రతి మండలానికి మోడల్ స్కూల్, పాలిటెక్నిక్ కళాశాల, మార్కెట్ యార్డులు ,సింగూర్ బ్రిడ్జ్ ,ఎన్నో పెద్ద పెద్ద పనులు తన నియోజకవర్గానికి



తీసుకురావడం జరిగిందని అవి ముందు తరాల పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తీసుకొచ్చాను అని ఆయన గుర్తు చేశారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అయిన తర్వాత 30 పడకల ఆసుపత్రి వట్టిపల్లి 150 పడకల ఆసుపత్రి జోగిపేట్ ప్రతి మండలానికి సబ్ సెంటర్లు ఇవ్వడం త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు తన నియోజకవర్గం లో నిరక్షరాసులు ఉండొద్దని అందరూ చదువుకున్న వారై ఉండాలని ఎంతో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత పదవులు తెచ్చుకోవాలని నియోజకవర్గ ప్రజల వారి పిల్లలు భవిష్యత్తులో ఉన్నత చదువులకు దోహదపడాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. త్వరలో సింగూర్ టూరిజం ఏర్పాటు చేసి పుల్కల్ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఆర్ అండ్ బి ఈఈ రాంబాబు, డి ఈ రవీందర్, ఆర్డిఓ పాండు, తాసిల్దార్ కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, లక్ష్మారెడ్డి, అంజయ్య, గోవర్ధన్, బోయిని శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దుర్గయ్య, సి డి ఆర్ యువసేన అధ్యక్షుడు విక్రమ్, వెంకటేష్, మేతరి పోచయ్య, మాజీ ఉప సర్పంచ్ లు, మన్నె విట్టల్, సింగూర్ శ్రీనివాస్, పోచారం వెంకటరెడ్డి, శ్రీకాంత్ గౌడ్, ఆత్మూరి రవీందర్, బోయిని దామోదర్, ఫక్రుద్దీన్, యాదయ్య, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాల్మీకి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

## సిపి అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం రోజున కమిషనర్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి సిపి అనురాధ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శమని అన్నారు. ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషుల బోధనలను ద్వారా మహర్షి వాల్మీకి మారి అద్భుతమైన రామాయణం గ్రంథాన్ని అందించిన మహనీయుడు వాల్మీకీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్ మల్లారెడ్డి, ఏఓ యాదమ్మ, ఎస్పీ ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, శ్రీధర్, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, సూపరింటెంట్లు మమ్మద్ ఫయాజుద్దీన్, యం ఏ అబ్దుల్ ఆజాద్, అలీషా పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధికి కృషి

## మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 13, 22 వార్డులలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. 13 వార్డులో 30 లక్షలు, 22వ వార్డులో 49.80 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ సాధారణ నిధులతో వార్డుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు కౌన్సిలర్లు వి.వేణు పాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ఏ ఈ కిష్టయ్య, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, ఆయా కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ స్థాయి ఈవెంట్ లో పాల్గొన్న బొల్లారం జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్

**ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ శ్రీనివాస్, విద్యార్థిని లాస్య గవ్వర**




ప్రిన్సిపాల్ ఎన్.ఎస్. శ్రీనివాస్

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థిని గవ్వర లాస్య క్రాస్ రోడ్స్ ఇంటర్ జనరేషనల్ కేఫ్ – 2024 ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ శ్రీనివాస్, డైరెక్టర్ కె.సతీష్ కుమార్ సంయుక్తంగా తెలిపారు. ఐదు దేశాల నుంచి ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఫైనల్ రౌండ్ కు చేరగా అందులో బొల్లారం విద్యార్థిని లాస్య గవ్వర ఒకరని తెలిపారు. గురువారం ఇండియా సమయం ప్రకారం మధ్యాహ్నం రెండు గంటలకు విద్యార్థిని లాస్య, ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఇద్దరు కలిసి వర్చువల్ గా 120 నిమిషాల పాటు నాలెడ్జ్ కేఫ్ ఈవెంట్లో మూడు రౌండ్లలో పాల్గొన్నారు. గ్లోబల్ స్థాయిలో పాఠశాల విద్యార్థులు సత్తా చాటడంపై డైరెక్టర్ సతీష్ కుమార్, కో ఫౌండర్స్ స్మిత భోగరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డి.నాగమణి విద్యార్థిని అభినందించారు.



లాస్య గవ్వర ,9వ తరగతి



# వాల్మీకి ఘన నివాళి

**- చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్.**

**- మహనీయుని జీవిత చరిత్ర యువతకు స్ఫూర్తిదాయకం.**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ఆది కవి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు . జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ మహోన్నతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దుర్గుణాలను విడనాడి, సద్గుణాలను అలవర్చుకోవాలని, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రతి ఘట్టం నైతిక, సామాజిక విలువలను ఉపదేశిస్తుందని, కుటుంబ బంధాలు, సుపరిపాలన వంటి అనేకానేక అంశాలను బోధిస్తుందని గుర్తు చేశారు. మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవి గా, తత్వవేత్తగా పెరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,డి ఆర్ ఓ పద్మజ రాణి , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



### మంత్రి పొన్నాలను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు జర్నలిస్ట్ లు



కొల్చారం మేజర్ న్యూస్ కొల్చారం మండలం నుంచి వెళ్లిన భక్తులతో కలిసిన మంత్రి పొన్నాల కర్ణాటక రాష్ట్రం గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గురువారం చేరుకొని దత్తాత్రేయ స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పౌర్ణమి ని పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామి దర్శనం కోసం వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టులు మంత్రిని కలిశారు. ఆప్యాయంగా ప్రతి ఒక్కరిని పలకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అవసరమైతే హైదరాబాద్ కు వచ్చి తనను కలువమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ) లకు తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తను కృషి చేస్తానని పేర్కొన్నారు.మంత్రి ని కలిసిన వారిలో జర్నలిస్ట్ లు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్,శివ కుమార్ గౌడ్,నర్సిములు, నాయకులు కొమ్ముల రాజగౌడ్, మహేష్ గౌడ్,సత్యం,శ్రీహరి, నాగరాజు తదితరులు ఉన్నారు.

# కడవేరుగు బ్రిడ్జ్ నిర్మాణం పనులు ప్రారంభం



చేర్యాల మేజర్ న్యూస్ : కడవేరుగు బ్రిడ్జ్ నిర్మాణం పనులు ప్రారంభం కావడం చేత సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పరిసర గ్రామాల ప్రజలతో టిఆర్ఎస్ నాయకులు గురువారం రోజున మిఠాయిలు పంచుకున్నారు. సుమారు 50 సంవత్సరాల సుదీర్ఘ ఇబ్బందులకి స్వస్తి పలుకుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషి తో ఈ నెల 16 న కడవేరుగు బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభమైనాయి. చేర్యాల నుంచి యాదగిరిగుట్ట , కొమురవెల్లి పుణ్యక్షేత్రాలకు వెళ్లే అనేక మంది ప్రయాణికులు ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేస్తుంటారు. కడవేరుగులో లెవల్ వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉండటం చేత ప్రయాణికులకు రాకపోకలు అనేక ఇబ్బందులు అయ్యేవి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించిన నాటి ప్రభుత్వం, జిల్లా మంత్రి హరీష్ రావు బ్రిడ్జి నిర్మాణానికి 2 కోట్ల 72 లక్షల వ్యయంతో 06 ఏప్రిల్ 2023 నాడు బ్రిడ్జి నిర్మాణముకి సాంక్షన్ చెయ్యడం జరిగింది. దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ 10 జూన్ 2023 నాటికి పూర్తయింది. తర్వాత వచ్చిన అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా పనులు ఆలస్యం జరిగింది .ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం లో సాంక్షన్ పనులు అన్నిటిని నిలిపివేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో పనులు ఇప్పటివరకు ఆలస్యమైంది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేకత కృషి తో ఇంజనీరింగ్ విభాగంతో జిల్లా కలెక్టర్ జిల్లాలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో కూడా మినిస్టర్ దృష్టికి తేవడంతో అప్రమత్తమైన అధికారులు పనులు ప్రారంభించడం జరిగింది. బ్రిడ్జి కి సంబంధించి సాంక్షన్ మరియు టెండర్ ప్రక్రియ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే పూర్తయింది. నిర్మాణానికి సంబంధించి కూడా ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని అధికారుల వెంబడిపడి పనుల ప్రారంభానికి కృషి చేసింది. స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కే ముమ్మాటికి క్రెడిట్ దక్కుతుంది అని ఈ ప్రాంత ప్రజలు మిఠాయిలు పంచుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కడవెరుగు , పెదరాజపేట, పోతిరెడ్డిపల్లి, నాగపురి, శభాష్ గూడెం గ్రామాల ప్రజలతో తాజా మాజీ సర్పంచ్లు ఎంపీటీసీల తో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దామరకుంట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు చట్టాల రక్షణ పై అవగాహన



మేజర్ న్యూస్ మర్కుక్ : మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దని ఎస్ ఐ దామోదర్ షీ టీం సభ్యులు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుళ్లు రాంచంద్రారెడ్డి, మహేష్ స్కూల్ హెడ్మాస్టర్ బాల్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

# వంగపల్లి నుండి వల్లంపట్ల ఉప్పరోనిగడ్డ గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ డిమాండ్



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని వంగపల్లి ధర్మారం గ్రామాలలో గురువారం సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశాలకు జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ ముఖ్య అతిథిగా హాజరై ఎర్రజెండా ఎగరవేసి మహాసభను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మారం గ్రామంలోని రేబర్తి గ్రామానికి వంగపల్లి గ్రామం నుండి ఉప్పరోనిగడ్డ వంగపల్లి నుండి వల్లంపట్ల గ్రామానికి రోడ్డు మార్గం సరిగా లేక రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీటీ రోడ్డు లేక ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. నిత్యం ప్రజలు ప్రయాణించే రోడ్లను వదిలిపెట్టి జనసంచారం చేయని లద్నూర్ వంగపల్లి గ్రామాల మధ్య బిటి రోడ్డు మంజూరు చేయడం అధికారులు ఎవరి ప్రయోజనం కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని బీటీ రోడ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి,చొప్పరి రవికుమార్, గుడ్డ రమేష్, కింగర్ల సత్తయ్య, కింగర్ల రాజన్న, శ్రీను, ఐలయ్య,జక్కుల ఎల్లయ్య, కొందూరి లక్ష్మణ్, బియ్య రాజయ్య, కనకారెడ్డి, ఐలయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నివాళి




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సంస్కృత సాహిత్యంలో మొదటి కవిగా గౌరవించబడిన గొప్ప ఋషి, ఉత్తర కాంటోతో సహా 24,000 శ్లోకాలు, 7 కాండాలు (కాండలు) కలిగి ఉన్న ఇతిహాసమైన రామాయణ రచయిత మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం రోజున స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో వారి చిత్ర పటానికి కమిషనర్ అశ్రిత్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం మానవాళికి ఆదర్శంగా ఉ ందన్నారు.కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు అనే నానుడిని రుజువు చేసిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

**మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు**



మర్కుక్ మేజర్ న్యూస్: మండలం లోని నరసన్నపేట గ్రామంలో ఏంబరి బాల నరసయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,మండల బి ఆర్ ఎస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలారెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి తాజా మాజీ ఎంపీటీసీ నరేందర్, ఆధ్వర్యంలో 35 000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపరాదు

## ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని రాజీవ్ రహదారి దుద్దెడ టోల్ గేట్ నుండి బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవక్కపల్లి వరకు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ,ఆర్ & బి డిఈ వెంకటేష్, ఆర్ & బి జేఈ ముజాఫరుద్దీన్, హెచ్ కె ఆర్ డీజీఎం విజయ్ భాస్కర్ తో కలసి గురువారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ తప్పిదం అధిక వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపినారు. హెచ్ కె ఆర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతో థర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్దాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్,వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వర్షాలతో రోడ్లు గుంతలు పడి నాయని వాటిని పూడ్చడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్ కు వచ్చే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజీవ్ రహదారిపై ఇతర రోడ్లలో కార్నర్స్ వద్ద చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడం వలన దగ్గరికి వచ్చే వరకు వాహనాలు వచ్చేవి కనబడుట లేదు అందువలన పెరిగిన కొమ్మలను తొలగిస్తామని అన్నారు.స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగ నియంత్రణ చర్యలు చేపడతామని తరచుగా వాహనాలు తనిఖీ చేసి మద్యం సేవించిన వారికి అతి వేగంగా వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వేగ నియంత్రణ కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనను పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించవచ్చని సూచించారు. రాజీవ్ రహదారి మరియు ఇతర స్టేట్ హైవేలపై రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకం




(మొదటి పేజీ తరువాయి)

పటాన్ చెరు మేజర్ న్యూస్...జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, రాజకీయాలను యువత సీరియస్-గా తీసుకోవాలని కొల్లం లోక్-సభ సభ్యుడు, రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి ఎన్.కె. ప్రేమచంద్రన్ పిలుపునిచ్చారు. చేంజ్-మేకర్స్ పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో గురువారం ఆయన అతిథిగా పాల్గొన్నారు. పరివర్తన కార్యక్రమాలపై దృష్టి సారించి, నాయకత్వం, భారతదేశ భవిష్యత్తుపై తనకున్న లోతైన అవగాహనను గీతం విద్యార్థులతో పంచుకున్నారు. జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, రాజకీయ వ్యవహారాల పట్ల యువత విముఖత చూపడం సరికాదన్నారు. రాజకీయ, పార్లమెంటరీ విషయాలలో వారికి అవగాహన కల్పించడం అవశ్యమని, అటువంటి చొరవ ఫలవంతమైన ఫలితాలను ఇస్తుందని, అంతిమంగా జాతి శ్రేయస్సు కోసం పార్లమెంటరీ, రాజకీయ వ్యవస్థలను బలోపేతం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. చర్చల ఆధారంగా పార్లమెంటులో ప్రైవేటు సభ్యుల తీర్మానం ప్రభుత్వ విధానాన్ని ఎలా ప్రభావితం చేసిందో వివరిస్తూ, తన స్వీయ అనుభవాన్ని ప్రేమచంద్రన్ పంచుకున్నారు. రాజకీయ సంకల్పం, పట్టుదల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, పార్టీ బలంతో సంబంధం లేకుండా ప్రభావవంతమైన మార్పును సాధించవచ్చని పేర్కొన్నారు. వార్డు సభ్యుని స్థాయి నుంచి, ఎమ్మెల్యే, మంత్రిగా, ఐదుసార్లు ఎంపీగా తన మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని ప్రతిబింబిస్తూ, ప్రేమచంద్రన్ తన విజయానికి కృషి, అంకితభావమే కారణమన్నారు. ప్రజలతో సన్నిహితంగా ఉండటం, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉండటం తప్పనిసరని, ఇది వారి గుర్తింపు, మద్దతును సంపాదించడానికి కీలకమన్నారు. పార్లమెంటు సభ్యునిగా తన రోజువారీ కార్యకలాపాలపై మాట్లాడుతూ, పార్లమెంటరీ ప్రసంగాల కోసం సమగ్ర పరిశోధన, వాటి తయారీ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రాజకీయాలను సీరియస్-గా తీసుకోవాలని యువతరాన్ని ప్రోత్సహిస్తూ, అంకితభావంతో వారు గణనీయమైన ప్రభావాన్ని చూపగలరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పర్యావరణ సమస్యలను, ముఖ్యంగా వాయనాడ్ కొండచరియలు విరిగిపడటం, పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ యొక్క తక్షణ అవసరాన్ని ప్రేమచంద్రన్ నొక్కి చెప్పారు. రాజకీయ కార్యనిర్వాహకులు అభివృద్ధి పేరుతో పర్యావరణ సమతుల్యతను విస్మరించడం పట్ల ఆయన నిస్పృహ వ్యక్తం చేశారు. రాజకీయ చర్చల్లో పర్యావరణ సుస్థిరతకు ప్రాధాన్యత ఇవ్వాలని భవిష్యత్తు తరాలకు పిలుపునిచ్చారు . కేరళలో తలెత్తిన కోకా-కోలా ప్లాంట్ వివాదంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, పర్యావరణ సమస్యలు పారిశ్రామిక ప్రయోజనాల కోసం తరచుగా రాజీ పడటం, ముఖ్యంగా అట్టడుగు వర్గాలను ప్రభావితం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయాన్ని ఫణంగా పెట్టి అభివృద్ధి చేయడం తగదని, సమతుల్యత పాటించాలని హితవు పలికారు. రాజకీయాల పట్ల యువతరానికి ఉన్న భ్రమలను ప్రస్తావిస్తూ, వారు దేశానికి సేవ చేసే రంగంగా రాజకీయాలను చూడాలని ప్రేమచంద్రన్ కోరారు. ప్రస్తుత ఓటు బ్యాంకు రాజకీయాలపై ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాజకీయ సంస్కరణల ఆవశ్యకతను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారతదేశంలో కమ్యూనిజం వైఫల్యం గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ, చారిత్రక అవలోకనాన్ని ప్రేమచంద్రన్ అందించారు. ఈ ఉద్యమం భారతదేశ ప్రత్యేక రాజకీయ, సామాజిక, భౌగోళిక సందర్భాన్ని తగినంతగా పరిగణనలోకి తీసుకోలేదన్నారు. మనదేశ చరిత్రలో (క్విట్ ఇండియా ఉద్యమం) కీలక ఘట్టాలలో ప్రధాన స్రవంతి జాతీయ రాజకీయాల నుంచి కమ్యూనిజం వేరుపడడం, దాని ప్రాభవాన్ని కోల్పోవడానికి దారితీసిందన్నారు. కృత్రిమ మేథస్సు, సమాచార సాంకేతికత పెరుగుదలతో సహా మారుతున్న ప్రపంచ దృశ్యానికి అనుగుణంగా మారడంలో కమ్యూనిజం విఫలమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ సమన్వయంగా చేయగా, గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్ వందన సమర్పణ చేశారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావుతో కలిసి ఆయన అతిథిని సత్కరించారు. కేరళలోని అత్యంత నిజాయితీ గల నాయకులలో ప్రేమచంద్రన్ ఒకరని శ్రీభరత్ కొనియాడారు. ఆయన సుదీర్ఘ సేవ, రాజకీయ వర్గాలలో ఆయనకు లభిస్తున్న గౌరవాలను ఎత్తిచూపారు. విలువైన విషయాలను గీతం విద్యార్థులతో పంచుకోవడానికి సమయం ఇచ్చిన ప్రేమచంద్రన్-కు శ్రీభరత్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదుచేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...హవేలీ ఘన్పూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఓటు హక్కు నమోదు చేసుకున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .పట్టభద్రులు, శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హవేలీ ఘన్పూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం,ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం సంబంధించి అర్హత కలిగిన జిల్లాలోని తాసిల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. 1.11.2021 కంటే ముందు డిగ్రీ, ఏదేని తత్సమాన అర్హతలు కలిగిన పట్ట భద్రులు, డిగ్రీ మెమో,ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ ,ఓటర్ ఐడి ,పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఈమెయిల్ ఐడి, ఫోన్ నెంబర్ అవసరం ఉంటాయన్నారు. అర్హులైన పట్ట భద్రులు ఫారం 18 తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ తహసిల్దార్ కార్యాలయం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్ గా లేదా ceotelangana.nic.in అనే వెబ్ సైట్ లో ఆన్లైన్ ద్వారా నవంబర్ 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా



పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. పూరించిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. నవంబర్ 6వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని,అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు.

## అక్రమ కూరగాయల షెడ్లు ఏర్పాటు పై చర్యలకు డిమాండ్

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలోని ఎన్రిచ్ ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కూరగాయల షెడ్డు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల పక్కనే అక్రమంగా కూరగాయల షెడ్డు ఏర్పాటు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. భారీ వాహనాలతో ఎల్లప్పుడూ రద్దీగా ఉండే రోడ్ల పక్కనే ఇష్టా రాజ్యంగా అక్రమంగా కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసే వారిపై మున్సిపల్ అధికారులు స్పందించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమము



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లాలో జాతీయ పశువ్యాధి నివారణ కార్యక్రమము 5వ విడత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ . వల్లూరు క్రాంతి మరియు జిల్లా స్పెషల్ జడ్జి . సునీత రవీందర్ రెడ్డి సంగారెడ్డి లోని వైకుంటపురం గోశాలలో ప్రారంబించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారు, రైతులు ఈ వ్యాధి సోకకుండా తమ పశువులకు తప్పనిసరిగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. పశువైద్య సిబ్బంది అన్ని గ్రామాలలో ముందస్తు సమాచారంతో వెళ్లి టీకాలు వేసి భారత్ పశుదాన్ యాప్ లో వివరాలు పొందుపరచాలని కోరారు. ఈ కార్యక్రమములోజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తెల్లజాతి పశువులు 99188 నల్లజాతి పశువులు 113828 మొత్తం 213016 ఉన్నాయని, ఇట్టి పశువులకు ప్రతి సంవత్సరం రెండుసార్లు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి టీకాల కార్యక్రమము, పశువులు కలిగిన ప్రతి రైతు పశువులకు టీకాలు వేయించాలని చెప్పడం జరిగింది. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించకపోతే పశువులలో పాలోత్పత్తి తగ్గుతుంది మరియు సంతానోత్పత్తి కుడా తగ్గిపోతుంది. ఈ టీకాలు 4 నెలలు పైబడిన ప్రతి పశువుకు ఇప్పించుకోవాలలని కోరారు. ఈ కార్యక్రమము నవంబర్ 14th వరకు జరగనుందని , కావున ప్రతి రైతు వారి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని తెలిపారు. వైకుంటపురం గోశాలలో మొత్తం 145 ఆవులకు టీకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో డా. వసంత కుమారి, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి, వైకుంటపురం గోశాల నిర్వాహకులు, వరదాచార్యులు, జిల్లా సహాయ సంచాలకులు డా. సి. హెచ్. రవీంద్ర ప్రసాద్ మరియు జిల్లా సహాయ సంచాలకులు డా. రాజేశ్వర్ , పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా. యామిని, డా. అజిత్ చంద్ర మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేసిన
## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖే మున్సిపల్ పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సేవోద్గం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొత్తం స్కూల్ విద్యార్థులకు నాలుగు లక్షల రూపాయలతో విద్యార్థులకు



బ్యాగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందు




రాణించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట రమేష్ చౌహాన్ సంజీవ రెడ్డి శంకర్ ముదిరాజ్ నారాయణ సంగామేశ్వర్ రాజు లయన్స్ క్లబ్ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ మరియు చంద్రశేఖర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్ రావు అలాగే పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్

**- అక్రమ కబ్జాలు కాపాడుకునేందుకే పేదలను అడ్డుపెట్టుకుంటున్న బిఆర్ఎస్**

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో రేషన్ కార్డులు లేని మరో నాలుగు లక్షల మంది రైతులకు త్వరలోనే ప్రభుత్వం పంట మాఫీ వర్తింపజేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్, మోగుల చెరువు తండా కు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు సుమారు అరవై మంది కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న 22 లక్షల మంది రైతులకు రూ 18 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. అలాగే రూ 2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులకు నిబంధనల మేరకు రుణమాఫీ అమలు చేయనుండగా, రైతు భరోసా, పంటల బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమాన్ని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం కాగా, ఇందుకు కేటీఆర్, హరీష్ రావుల రెచ్చగొట్టే చర్యలే నిదర్శనమని ఎద్దేవా చేశారు. మూసి సుందరీకరణతో పాటు సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం దృష్టి సారించగా, బిఆర్ఎస్ నేతల కబ్జాలు బయటపడతాయనే భయంతో గుర్తించిన పేదలను తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు. అయితే మూసి ప్రక్షాళనతో నష్టపోతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తూ ఆదుకుంటుండగా, కేటీఆర్, హరీష్ రావులు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. అంతేకాకుండా గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు తీవ్ర భారం అవుతుండగా, పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం ఉంటుందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలతో మమేకమై పని చేయాలని, కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయడంతో పాటు ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పికొట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సత్తయ్య, అజ్గర్, డప్పు గణేష్, అంజత్, కిష్ట రెడ్డి తదతరులు పాల్గొన్నారు

# రాజీవ్ రహదారి మార్స్ ఇండియా కంపెనీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- ప్రమాదంలో వనిత అక్కడికక్కడే మృతి - భర్త బాలేష్, కుమారుడు దేవేందర్ లకు స్వల్ప గాయాలు**

**- సిసి ఫుటేజ్ లను పరిశీలించి దుండగున్ని పట్టుకుంటామన్న పోలీసులు**



**వనిత**

గజ్వేల్ మేజర్ న్యూస్:-బంధువుల ఇంటికి శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన రాజీవ్ రహదారి మాస్ ఇండియా కంపెనీ వద్ద చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాదులోని దోమలగూడ కు చెందిన బాలేష్ గత కొన్ని సంవత్సరాలుగా అమెజాన్ లో పనిచేస్తూ దోమలగూడలో భార్య పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి యాక్టివా %ూ ఖీచీ% 4954 వాహనంపై శుభకార్యానికి భార్య బోపన్న గారి వనిత (46 ) కుమారుడు దేవేందర్ తో కలిసి నిన్న ఉదయం 11 గంటలకు ప్రాంతంలో గంభీరావుపేట మండల కేంద్రంలో జరిగిన శుభకార్యానికి బయలుదేరి వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో వర్గల్ మండల పరిధి రాజీవ్ రహదారి మార్స్ ఇండియా కంపెనీ వద్ద గుర్తుతెలియని వాహనం వెనకాల నుంచి ఢీకొనడంతోఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో బాలేష్ కుమారుడు దేవేందర్ కు స్వల్ప గాయాలు కాగా, భార్య వనిత అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాదంపై స్థానిక గౌరారం పోలీస్ లను ఆరా తీశారు. సి సి ఫుటేజ్ లను పరిశీలించి ప్రమాదానికి కారణమైన దుండగున్ని తులోకి తీసుకుంటామని బంధువులకు తెలిపారు.

# అక్రమ కబ్జాలు కాపాడుకునేందుకే పేదలను అడ్డుపెట్టుకుంటున్న బిఆర్ఎస్

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూం కుంట నర్సారెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్:-రాష్ట్రంలో రేషన్ కార్డులు లేని మరో నాలుగు లక్షల మంది రైతులకు త్వరలోనే ప్రభుత్వం పంట మాఫీ వర్తింపజేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్, మోగుల చెరువు తండా కు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు సుమారు అరవై మంది కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న 22 లక్షల మంది రైతులకు రూ 18 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. అలాగే రూ 2 లక్షలకు పైగా రుణ%శీ% ఉన్న రైతులకు నిబంధనల మేరకు రుణమాఫీ అమలు చేయనుండగా, రైతు భరోసా, పంటల బీమా పథకాన్ని వర్తింపజేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమాన్ని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం కాగా, ఇందుకు కేటీఆర్, హరీష్ రావుల రెచ్చగొట్టే చర్యలే నిదర్శనమని ఎద్దేవా చేశారు. మూసి సుందరీకరణతో పాటు సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం దృష్టి సారించగా, బిఆర్ఎస్ నేతల కబ్జాలు బయటపడతాయనే భయంతో గుర్తించిన పేదలను తప్పుదారి పట్టిస్తున్నట్లు తెలిపారు. అయితే మూసి ప్రక్షాళనతో నష్టపోతున్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తూ ఆదుకుంటుండగా, కేటీఆర్, హరీష్ రావులు జీర్ణించుకోలేకపోతున్నట్లు విమర్శించారు. అంతేకాకుండా గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు తీవ్ర భారం అవుతుండగా, పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం ఉంటుందని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలతో మమేకమై పని చేయాలని, కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చేయడంతో పాటు ప్రతిపక్ష పార్టీల విమర్శలను తిప్పికొట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, సత్తయ్య, అజ్గర్, డప్పు గణేష్, అంజత్, కిష్ట రెడ్డి తదతరులు పాల్గొన్నారు

# అల్లాదుర్గం లో రేపటి నుంచి కోర్టు సేవలు



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: అల్లాదుర్గంలో శనివారం నుంచి కోర్టు సేవలు అందుబాటులోకి రానున్నట్లు ఆర్డీవో రమాదేవి చెప్పారు. గురువారం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. కోర్టును పూర్తి స్థాయిలో ప్రారంభించే విధంగా రెవెన్యూ విభాగం నుంచి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరలో నిర్వహించే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మండలంలోని వారు ఓటు నమోదు చేసుకునేలాం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అంతేకాకుండా ధరణి పోర్టల్ లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతోపాటు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకి జవాబుదారితనంగా వ్యవహరించాలని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ ద్వారా పొందే ధ్రువపత్రాలను దరఖాస్తు చేసుకుంటే వాటిని కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లయ్య, ఉప తహశీల్దారు ఇమ్రాన్, ఆర్ఐ లు సందీప్, వర లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ స్వర్ణలత, సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



గజ్వేల్ మేజర్ న్యూస్ :-సిద్ధిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని స్థానిక గ్రామానికి చెందిన చెంది బూదమ్మ ( 70 ) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడపల నర్సింహారెడ్డి మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు.గుండె నిబ్బరం చేసుకుని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులు ఓదార్చారు. మృతురాలికి ఇద్దరు కుమారులు యాదగిరి, లక్ష్మణ్ లు ఉండగా పెద్ద కుమారుడు హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. చిన్న కుమారుడు లక్ష్మణ్ ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. పరామర్శించిన వారిలో జిల్లా కోఆప్షన్ మెంబర్ సయ్యద్ సలీం, మంద యాదగిరి, మంద వెంకటేష్ తదితరులు ఉన్నారు

## రామాయణ కావ్య రచయిత వాల్మీకి జయంతి వేడుకలు



కుల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో వాల్మీకి జయంతి పురస్కరించుకుని మహర్షి వాల్మీకి గారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ గఫార్ మియా. మాట్లాడుతూ... శ్రీ రాముడి దివ్య చరిత్రను మానవాళికి అందించిన వాల్మీకి మహర్షి మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన జ్ఞాన ఘని అని వేదాల సారాంశాన్ని, రాముని ఆదర్శాన్ని ప్రపంచానికి రామాయణం రూపంలో అందించిన "ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి" సందర్భంగా కొల్చారం మండల ప్రజలందరికీ మహర్షి వాల్మీకి జయంతిని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రామాయణాన్ని రచించి, ఆది కవిగా పేరు ప్రఖ్యాతలు గావించిన వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో అతను మొదటి పురాణ గాథను రచించారు కాబట్టి ఆయనకు ఆదికవి అనే బిరుదు ఉంది. వాల్మీకి రచించిన రామాయణానికి జీవితంలో నైతిక, ఆధ్యాత్మిక విలువలు నేర్పే జీవిత పాఠంగానూ గుర్తింపు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, శేఖర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సాయిలు, అమరేశ్వరి, నీరుడి శేఖర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇప్పటివరకు రూ.849 కోట్ల రూపాయలు 98245 మంది రైతుల ఖాతాలో జమ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..జిల్లాలో ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98 245 మంది రైతుల బ్యాంకు ఖాతాలో రుణమాఫీ కింద జమ చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్



వల్లూరు క్రాంతి తో కలిసి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, రుణమాఫీ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకం ను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకారులతో రుణమాఫీ పై తరచూ సమీక్షలు జరిపి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వరి పంటను రెండు పంటలుగా సాగు చేయడం వల్ల భూసారం దెబ్బతింటున్నదని యాసంగిలో పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించి భూసారం పెంపొందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రెండు పంటలు వరి పండించడం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని ఈ విషయంలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రుణ మాఫీ ఇంకా మిగిలిన రైతులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకొని ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు కొందరు రైతులకు ఆధార్ ధరణి పుస్తకాలలో పేర్ల ల్లో తేడా కారణంగా రు-ణమాఫీ అందడంలో జాప్యం జరుగుతుందని అధికారులు ఒక మంత్రికి సూచించారు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు . వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే రైతు కుటుంబ సభ్యుల సర్వే చేశారని సర్వే ప్రకారం రైతు రుణమాఫీ 2 లక్షల ఋణ మాఫీ ప్రభుత్వ నిభందనల ప్రకారం అందించాలని పేర్కొన్నారు.జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సన్న రకం దొడ్డు రకం దాన్యం కొనుగోలు కోసం మొత్తం 211 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయునట్లు తెలిపారు. ప్రభుత్వం సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలు రూ.2320 రూపాయలు, కామన్ వెరైటీ రకానికి రూ.2300 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు . సన్న రకంధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు కోసం తెలంగాణా ప్రభుత్వం రూ.500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం గ్రహించుకొని తూకంలో ధరలు మోసం లేకుండా మోసం లేకుండా లబ్ధి పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించడంతోపాటు మిల్లులలో ధాన్యం దిగుమతి వేగవంతంగా పూర్తి అయ్యేలా అవసరమైన అవసరమైన హమాలీలను కోనుగోలు కేంద్రాలు, మిల్లులో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన టార్పాలి ఇల్లు తుర్పారబట్టి యంత్రాలు తేమ చూసే యంత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల తూకంలో మోస పోకుండా ఉ ఒడేందుకు కోసం తూనికల కొలతల శాఖల అధికారులు జిల్లాలోని అన్ని ధర్మ కాంట లలో తనిఖీలు చేపట్టాలన్నారు తూకంలో ఎక్కడైనా. మోసం జరుగుతున్నట్లు అధికారులు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం రవాణా లో సమస్యలు తలెత్తకుండా అవసరమైన వాహనాలను సమకూర్చుకోవాలని ప్రమాణ శాఖ అధికారులు ఆదేశించారు. రైతులకు సమస్యలు తలెత్తకుండా ధాన్యం తోకం వేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు తహసిల్దార్లు డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు జిల్లా స్థాయిలో కలెక్టర్ అదనపు కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ కొనుగోలు కేంద్రాలలో సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఖాళీ సంచులు కొడత లేకుండా ముందు జాగ్రత్తగా జిల్లాకు అవసరమైన సంచులు అందుబాటులో ఉంచుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పౌరసరఫరా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కొండలరావు ఎల్ డి ఎం గోపాల్ రెడ్డి డిఆర్డిఏ పిడి జ్యోతి, సహకార శాఖ మార్కెటింగ్ శాఖ తూనికల కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చెయ్యాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి మార్కెటింగ్, సహకార, సిసిఐ, పోలీస్,అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 36 వేల142 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఈ నెల 25 వ తేదీ వరకు పత్తి కొనుగోళు ప్రారంభించాలని ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు, అత్యవసర నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిపాక శాక ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు.కోటలీ యాప్ ను రైతులు డౌన్లోడ్ చేసుకోవాలని, రైతుల ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దతు ధర 7521 రూపాయలుగా ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు ద్వారా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ అధికారి యాదయ్య జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు అగ్నిమాపక అధికారి వేణు లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్ జిల్లా రవాణా అధికారి జి శ్రీనివాసరావు మండలాల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన : కెడం లింగమూర్తి

- ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రమాణ స్వీకారం చేయించిన లైబ్రరీ సెక్రటరీ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : గ్రంథాలయం లకు ప్రభుత్వం పారదర్శకంగా పని చేయాలని నిరుద్యోగులు ఉద్యోగాలు పొందడానికి విషయ సంగ్రహణ చేయాలని ఎక్కడ ఇబ్బందులు లేకుండా కొత్త ఛైర్మన్ లను నియమిస్తుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గా లింగమూర్తి గురువారం రోజున జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నూతన జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన లింగమూర్తిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏ పరీక్ష నిర్వహించిన తెలంగాణ మొత్తంలో సిద్ధిపేట జిల్లా అధిక ఉద్యోగాలు సాధించాలని కోరారు. గతంలో వాళ్ళు చెప్పిందే వినాల్సిన పరిస్థితి కాని కాంగ్రెస్ ప్రజా పాలన లో అలాంటి పరిస్థితి లేకుండా చేస్తున్నామన్నారు. గ్రామాల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నామని,ఎవరికైనా రాకపోతే అధికారులకు పిర్యాదు చేయాలని సూచించారు. ఆరోగ్య శ్రీ అందిస్తున్నాం.. ఆర్టీసి బస్సులో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కుంటుందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. లక్ష రూపాయలు రుణమాఫీ 4 దశలో చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై మాట్లాడే అర్హత లేదన్నారు. 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ పూర్తయిందన్నారు. 2 లక్షల పైన ఉన్న వారికి 2 లక్షల వరకు కూడా చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 100 కోట్ల రూపాయల వసతి గృహాల అద్దె బకాయిలు చెల్లించమన్నారు. విద్యా బోధన కోసం ఫీజు రీయింబర్స్మెంట్ పేరు తో కాలేజీలు మూసి వేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం ను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని ,స్కూల్ లకి ఉచిత విద్యుత్,శానిటేషన్ సిబ్బంది నియామకం ,డ్రింకింగ్ వాటర్ సౌకర్యం కల్పించామన్నారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్ ట్టి డీఎస్సీ పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. 5 వేల కోట్లతో 29 స్కూల్ లకి



ఈ సంవత్సరానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లకు శంఖు స్థాపన చేసుకున్నామన్నారు. బి ఆర్ ఎస్ హయంలో సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. లైబ్రరీ విద్యార్థి నిరుద్యోగులకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. వారికి ప్రత్యేక శిక్షణ అవసరం ఉంటే బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ స్టడీ సర్కిల్ లో ద్వారా శిక్షణ ఇప్పించి ప్రతి నోటిఫికేషన్ లో ఈ జిల్లా ఉద్యోగాలు పొందడంలో ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. రాజకీయంగా సిద్ధిపేట ప్రాంతానికి ప్రజలకు సేవ చేసే విధంగా కొన్ని బాధ్యతలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి,సిద్ధిపేట,దుబ్బాక ఇంచార్జీ లు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ కలెక్టరు శ్రీనివాస్ రెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.